

# పుస్తక పరిచయం




అమెరికాలో స్థిరపడిన ప్రవాసాంధ్ర రచయిత్రులలో ఉమ గారి కవిత్వానిది విభిన్నమైన శైలి.. సొంత గొంతుక. ఆర్ద్రపూరితమైన భావాలు, సున్నితమైన ఊహాలు, చివురుటాకుల స్పర్శలా మనసుని తాకే పద సౌందర్యం.. ఉమగారి కవిత్వం ప్రత్యేకత. ఇవి కేవలం వచన కవితలు కాదు. లయాత్మకంగా సాగే గేయ కవితలు. అన్ని గేయాల్లోనూ ఆర్ద్రత స్పష్టంగా కనిపిస్తుంది. చదువుతున్నంతసేపూ ఒక భావ ప్రపంచంలో విహరిస్తాం. ఒక్కో పదం ఒక్కో అందాన్ని కళ్ళముందు ఆవిష్కరిస్తుంది. మృదు సమీరాలు, రాగరంజిత గగనాలు, సంధ్య వెలుగులు, మందారమొగ్గలు, శతదళ కుసుమాలు.. ఒక కొత్త ప్రపంచానికి ద్వారాలు తెరుస్తాయి.

మచ్చుకి కొన్ని చరణాలు..

"మిన్నులన్నీ వెన్నెలాయెను
వన్నెలన్నీ కన్నెలాయెను
పున్నమేమొ పున్నెమాయెను
వెన్నుడేమో కానడాయెను.."

"..

"నెలతల కనులవి తామర రేకులు
ఉవిదల వదనము పద్మము బోలును
కవితకు నెలవగు మనికియె నాదని
జగతికి తెలియగ విరిసిన కమలను.."

ప్రత్యేక సందర్భాలలో వ్రాసిన కొన్ని గేయకవితలు, పూర్తి పాటల రూపంలో సాగిన సంకీర్తనలు కూడా ఈ సంపుటిలో చోటు చేసుకున్నాయి. అందమైన ముఖచిత్రం, చక్కటి ముద్రణ ఈ పుస్తకంలోని భావ సౌందర్యానికి పరిమళం అద్దినట్లున్నాయి.

***

*Dr.Uma Eyyunni*
*P.O.BOX 860007*
*St.Augustine*
*FLORIDA 320 86*
*USA*
*eyyunni@yahoo.com*




డాక్టర్ ఉమగారు వెలువరించిన మరో గేయ కవితా సంపుటి 'గాలి పల్లకి'. సంపుటి పేరే ఎంతో భావస్ఫోరకంగా ఉంది. ఇందులోని గేయ కవితలు కూడ అంతే మధురంగా సాగాయి. అన్నింటిలోనూ అంతర్గతంగా తొంగిచూసే ఆధ్యాత్మికత ఈ గేయాల ప్రత్యేకత. నిత్యజీవిత సత్యాలని అందమైన పదాల పొందికగా మన ముందు ఉంచుతున్నారు రచయిత్రి.

"నిన్ననేమో మోడులమ్మ
నేడు పూవుల బోడులమ్మ
కు తొడిగిన రెమ్మరెమ్మ
వేకువిచ్చిన వరములమ్మ.."

చరమాంకం అనే గేయంలో ఇలా అంటారు..

"సాగిపోయెడు జీవన యానము
తోడువచ్చిన చెలుని స్నేహము
ఒడిదుడుకుల రహదారిలో
బడలిన మానస యానము.."

మొత్తం సంపుటిలోని గేయాలన్నింటికీ ప్రతినిధిలా బాపు గారు చిత్రీకరించిన ముఖ చిత్రం ఈ పుస్తకానికి ప్రత్యేక ఆకర్షణ

***

***Dr.Uma Eyyunni***
***P.O.BOX 860007***
***St.Augustine***
***FLORIDA 320 86***
***USA***
***eyyunni@yahoo.com***

ఈ శీర్షికలో తమ పుస్తక పరిచయాలు ప్రచురింపబడాలనుకునే వారు, తమ పుస్తకాలు ఒక్కొక్క కాపీని క్రింది ఎడ్రసుకి మెయిల్ చెయ్యవలసిందిగా 'కౌముది' విజ్ఞప్తి చేస్తోంది.

Editor
KOUMUDI(Web Monthly)
4251 Escudo Ct
Dublin, CA 94568,USA